# మనుషులూ: పెద్దమనుషులూ

ఏదైనా ఒక వ్యవహారంలో కుండ బద్దలు కొట్టినట్లు మాటాడే మనిషి కావలసి వచ్చినా, ఎదటివాడి నోరు ఏదో విధంగా మూయించవలసి వచ్చినా, ఏదైనా ఒక అభాండాన్ని నిస్సంకోచంగా ప్రవేశ పెట్టవలసివచ్చినా, ఏదో విధంగా వ్యవహారాన్ని తమకు లాభసాటిగా పరిష్కారం చేయించుకో తలచుకొన్నా ఆవూళ్లోవాళ్లూ, చుట్టుపక్కల గ్రామాలవాళ్లూ నరసింహారావు పంతులునే పెద్ద మనిషిగా వెంట పెట్టుకు వెళ్లేవాళ్లు. ఆ చుట్టుపక్కల మరొకడెవడూ అంతటివాడు లేడు. ఆయనను ముందుగా పిలవకపోతే వ్యతిరేక పక్షంలో చేరి బాధించే ప్రమాదంకూడా ఉంది.

ఎదటివాళ్ల లోపాలను, లేదా తను ఆరోపించ దలచుకొన్న లోపాలను నిస్సంకోచంగా, నిర్మొహమాటంగా, నిర్భయంగా, పాపభీతి లేకుండా బల్లగుద్ది కంచుకంఠంతో సభాముఖంలో నొక్కి చెప్పగల అఖండ ప్రజ్ఞ అతనికే ఉంది.

అందువల్లే అతనంటే అందరికీ భయం. అతని నోటికి భయపడీ, లౌకిక ప్రజ్ఞకు వెరగుపడీ, అతనిని ఎదుర్కొనే శక్తిలేకో, ప్రతీకారాన్ని భరించలేకో ఆయన తమపట్ల చేస్తున్న దురాగతాలను, అక్రమాలను, అన్యాయాలను అనేకమంది నిస్సహాయులూ, అనాథలూ, అమాయకులూ మౌనంగా దిగమింగుకొనేవాళ్లు.

* * *

బావికి దగ్గరగావున్న అరుగుమీద శుచిగా కూర్చొని నిమీలిత నేత్రాలతో సాయం సంధ్యావందనం ప్రారంభించాడు నరసింహారావు పంతులు. అస్తమయ సూర్యకాంతికి తళతళా మెరుస్తూన్న అతని బట్టతలా, పెద్ద ముక్కూ వింతగా కనిపిస్తూ ఉన్నాయి

సమయంకోసం ఎదురుచూస్తున్న పంతులు చెల్లెలు కాంతమ్మ ఇంట్లోనుంచి వచ్చి అరుగుకు కొంచెం దూరంగావున్న ఎర్రగన్నేరు చెట్టుకు దగ్గరగా నిల్చుంది. అన్నగారితో మాట్లాడాలని ఆమె ధైర్యాన్ని కూడదీసుకొంటూంది. కాంతమ్మ తనతో మాట్లాడాలని వచ్చి నిల్చుందని పంతులు నిమీలిత నేత్రాల ద్వారా గ్రహించాడు.


పంతులు కాంతమ్మకు మాట్లాడడానికి సమయాన్ని చిక్కనివ్వకుండా ఎప్పుడూ పదిమందితో కూర్చోడం, త్వరగా ఎక్కడికో వెళ్లుతున్నట్లు వెళ్లడం, ఎవరిమీదనో విసుక్కుంటున్నట్లు కేకలు వేస్తూండటం చేస్తూ ఉన్నాడు. అందువల్ల అసలే అన్నయ్యంటే భయ సంకోచాలుగల కాంతమ్మ ప్రయత్నం మూడురోజులుగా ఫలించలేదు ఇవాళ అన్నయ్యతో మాట్లాడి తీరాలని భగీరథ ప్రయత్నం చేస్తూంది. ఇంత క్లిష్ట సమయంలో యిప్పుడే అడగలేకపోతే తన బ్రతుకూ, తనకన్న కొడుకు బ్రతుకూ ఏమికాను? తన హృదయంలో ఆలోచించి

## చక్రవర్తి రంగస్వామి

పెట్టుకొన్న విషయాలను ఆమె అన్నయ్య ముందు అనగలదా. అంటే...ఏమో! ఆ విషయం ఆమెకే సందేహం. పూర్వానుభవాన్ని బట్టి అన్నయ్యముందు ఆమెకు నోరు పెగలదు. గుండె దడ కొట్టుకుంటుంది ఏడుపు కూడా వస్తుంది. అన్నయ్య తనకు జవాబు త్వరగా దొరకని ఏదో క్లిష్ట ప్రశ్న వేస్తాడు. జవాబుకు త్వర పెడతాడు. తాను జవాబు చెప్పలేదు. అతను వెళ్తాడు. తరువాత అంతా మామూలే. ఆమె యింటి పనులలోకి వెళ్లిపోతుంది. మనస్సులో బాధవున్నా చాకిరీ మాత్రం చేస్తూనే ఉంటుంది. ఆమె మనస్సు మరీ భారంగావుంటే సణుగుకుంటుంది. వెంటనే వదిన కామమ్మ అందుకుంటుంది పెద్ద గొంతుతో. కాంతమ్మ ఏదో జవాబు చెప్పడానికి ఉపక్రమిస్తుంది. ఇంతలో కచేరీ చావడిలోంచి సింహగర్జనం వినిపిస్తుంది.

"ఏమిటా వెధవగోల లోపల? జ్ఞానం లేకపోతే సరి?

అంతటితో కాంతమ్మ నోరు నొక్కుకుంటుంది. కామమ్మమాత్రం నిరాఘాటంగా కొన్ని విసురులువిసిరి తన యిష్టం వచ్చినప్పుడు ఊరుకుంటుంది.



# ★ మనుషులా: పెద్దమనుషులా ★

పంతులు ఆచమనం పూర్తిచేసి కాంతమ్మను చూడనట్లు నటించి యింట్లోకి వెళుతుండగా కాంతమ్మ గొంతుసవరించుకొని, ధైర్యం చిక్కబట్టి పంతులును అనుసరిస్తూ రెండు అడుగులు వేసి "అన్నయ్యా" అని పిల్చింది.

పంతులు నిలబడి కాంతమ్మవైపు "ఎందుకు?" అన్నట్లు తీక్షణంగా చూశాడు. కాంతమ్మ భయంతో లోపల వణికిపోతూ, లేని ధైర్యం తెచ్చుకొని, గద్గద స్వరంతో అన్నది: "అన్నయ్యా, సీతకు సంబంధం స్థిరపడి నట్లేనా?" కిందికి చూస్తూ—అన్నయ్య కళ్లల్లోకి చూసే ధైర్యం లేక.

"ఏం? ఎందుకూ?" నిర్లక్ష్యంగా అసహ్యించుకొంటున్నట్లు ముఖం చిట్లించుకొని చూస్తూ అన్నాడు.

"మీరు యితరత్రా సంబంధం స్థిరపరచుకొంటే రాముడి గతీ, వాని గతీ ఏమి కానురా అన్నయ్యా? మొదటినుంచీ అనుకున్న మాటలు ఏమైనట్టురా అన్నయ్యా? నిన్ను నమ్ముకున్నందుకు చివరకు ఇటాగేనా చెయ్యవలసింది?" అని అనేసింది—దుఃఖం ముంచుక వచ్చింది.

"ఇదిగో కాంతా, నువ్వు మాట్లాడే పద్ధతి చూస్తే నాకు వొళ్లు మండుతుంది. దేవుడు ఎవరి కెక్కడ కూర్చితే అక్కడ అవుతుంది. ఈ విషయంలో నువ్వు నాతో ఎక్కువగా మాట్లాడి ప్రయోజనం లేదు. నా కూతురికీ నీ కొడుక్కూ దైవం కూర్చలేదు" అని వ్యవహర్తలా కోపాన్ని నటిస్తూ అన్నాడు.

ప్రాణాంతకమైన కొన్ని ఘట్టాలలో దుర్బలుడికి మహాబలం వస్తుంది. పిరికిపందకు ఎక్కడలేని ధైర్యం వస్తుంది. అదేవిధంగా యీ ఘట్టంలో కాంతమ్మకు ఆవేశంపూనిన మనిషిలా వొళ్లు తెలియలేదు. విదిలించినట్లు శరపరంపరగా అనేసింది:

"దేవుడు కూర్చకేమిటి అన్నయ్యా? 'అర్థం, ప్రాణం ఆచార్య స్వాధీనం' అన్నట్లు ఉన్నదేదో తెచ్చి నీ చేతిలో నే ధారపోస్తిని - ఆ వేళకు వలుసును కాపాడి చదువు సంధ్యా చెప్పించి ఇంత మంచిస్థితికి తెచ్చి ఒక యింటివాణ్ణి చేస్తావని. చివరకు వాణ్ణి అక్షరజ్ఞానం లేకుండా అమాయకుణ్ణిగా తయారుచేసి పెట్టావు. కొంపా గోడూ తెగనమ్మి సన్యాసిని చేసి పెట్టావు చాటలో పడ్డప్పటినుంచీ ఇది రాముడి పెళ్ళాం అన్న సీతను పరాయివాడికి స్థిరపరచుకొన్నావ్. అది అలా జరిగినా, నీ బిడ్డను పటైనా మమ్మల్ని కనిపెట్టివుంటావనుకుంటే చివరకు అదీ సున్న చుట్టావ్. నిన్ను నమ్ముకున్నందుకు తోడబుట్టిన అనాధను నన్నూ, నా బిడ్డనూ యీవిధంగా అన్యాయం చెయ్యటం తగునట్రా అన్నయ్యా? నిన్ను నమ్మేబదులు ఏ అయ్యను నమ్ముకొని వంటకు కుదిరినా పెద్దలిచ్చిన ఆ కొంపా గోడూ నిల్చేది. నా కొడుకుకు కూటికీ గుడ్డకూ మొగంవాచేయవలసిన గతి పట్టేది కాదు. నిన్ను నమ్ముకొని చేతులారా ఎన్ని విధాల అన్యాయం అయిపోనురా, అయ్యో" అని హృదయవిదారకంగా వాపోయింది.

ఇంట్లోంచి కామమ్మా, 20 ఏండ్ల రాముడూ, పద్నాలుగేండ్ల సీతా అక్కడికి వచ్చి నిల్చున్నారు.

పంతులు మనస్సు మెత్తపడలేదు. పైగా కరుకు తేలింది. తనంటే భయమూ, భక్తీ రెండూ వున్న కాంత యివాళ తన బ్రతుకు బట్టబయలు చేయదలచుకుందా ఏమిటి? ఆమె యీవిధంగా తనముందు ధైర్యంగా, ఆవేశపూరితంగా మాట్లాడగలగటం అతను ఎప్పుడూ చూడలేదు ఇక ఆమెను పూర్తిగా పాతాళలోకానికి అణచివెయ్యదలచుకున్నాడు. ముఖమంతా కళుచేసుకొని పెద్ద గొంతుతో ఉరిమినట్లు అరిచాడు:

"ఏం? నోటికి వచ్చినట్లల్లా వాగుతున్నావ్? నీ సొమ్ము ఎవడు తిన్నాడని? బుద్ధితక్కువ మాటలు రానిచ్చావా మానుకో, చెల్లెలివి అయితే అయినావు గాని."

కాంతమ్మకు అన్నగారియందు సహజంగానే ఎంతో గౌరవమూ, అనురాగమూ ఉండేవి. భయమనేది ఆమెకు అతను ఇటీవల వహిస్తున్న దౌర్జన్య విధానం వల్ల క్రమంగా ఎక్కువైంది. దానితో ఆమెకు అన్నగారితో కష్టమూ సుఖమూ చెప్పుకునే చనువూ, అడిగి తెలుసుకొనే ధైర్యమూ పోయాయి. ఆమె అతనిని నమ్మి భర్తపోయిన వెంటనే వ్రాసియిచ్చిన పవర్ ఆఫ్ అటార్నీని రాముడు మేజరు అయ్యేటప్పటికే పూర్తిగా స్వార్థానికి ఉపయోగించుకొని ఆమెను అన్ని విధాలా అన్యాయం


ప్రపంచంలో మహోత్కృష్టమైన బాధానివారిణి




పొట్లు, కాలిపొండ్లు, బొబ్బలు, గాయాలనివారణకు మిక్కిలి నిరపాయమైన, నిశ్చయమైన సాధనం

ప్రమాదాలు సంభవిస్తాయిగనుక ఎల్లప్పుడూ జామ్-బక్‌ను అందుబాటుగా ఉంచుకోండి. జామ్-బక్ బాధోపశమనకారిణి. జామ్-బక్ క్రిమి విధ్వంసిని. గాయాలపై ప్రమాదకరమైన క్రిములను చేరనివ్వదు. జామ్-బక్ పుండ్లను త్వరలో మాన్పుతుంది. దీనిలో అమూల్యమైన అనేక ఔషధవస్తువులతోపాటు బాధానివారణశక్తి, క్రొత్తచర్మం పుట్టించేశక్తి, ఇంకా ఇతరసుగుణాలుగల క్లోరోఫిల్ కూడా చేరివున్నది. ఏనుగుగజ్జి, ఇంకా ఇతర చర్మవ్యాధుల నివారణకు, ఒరిసి, అలిసి, పుండు పడిన పాదాల బాధోపశమనం, బాధానివారణ నిమిత్తం. మూలశంక బాధను తీటను అణచివేయుటకుకూడా జామ్-బక్ వాడండి. - జామ్-బక్‌లో జంతువులకొవ్వు చేర్చబడలేదని హామీకలదు.

జామ్-బక్ మందుల వ్యాపారులందరివద్ద లభిస్తుంది.

చేశాడు. ఆమెకు యివ్వటేమీ ఆస్తిలేదు. రాముడికి ఉద్యోగార్హత గల విద్యలేదు.

పంతులు పెద్ద డాబా కట్టించుకున్నాడు. ఉన్న ఊళ్ళో పొలాలుకొన్నాడు.

అక్కడే నిల్చున్న రాముడి కండరాలు ఉద్రేకంతో కదలుతున్నాయి. ముఖం ఎఱ్ఱబడింది. హృదయంలో తెలియని మంట రగులుతోంది. ఇక సహించలేకపోయాడు.

"మా సొమ్ము నువ్వు తిన్నావంటే ఏమి చేస్తావేమిటి? అవకపోతే నీకీ యిల్లూ, పొలాలూ ఎక్కడివి? మీ తండ్రి యిచ్చిపోయాడా? ఏ ఉద్యోగంచేసి సంపాదించావ్?" అన్నాడు అన్యాయాన్ని ఎదిరిస్తున్నట్లు తెగించి ఒకడుగు ముందుకు వేసి.

ఏమి చేస్తావా? పాతాళలోకానికి అణిచేస్తాను" బుద్ధి తెప్పిస్తాను" అన్నాడు పంతులు రాక్షసుడిలా అట్టహాసంచేస్తూ.

"ఎవరికి" మెడ ఎత్తి కళ్ళల్లోకి నిర్భయంగా చూశాడు. వెనుక ముందులు చూడ తలచుకోనట్లు.

"ఎవరికా? నీకూ, మీ అమ్మకూ" అతను తన నేమీ చెయ్యలేడు కదా అన్న ధీమాతో పళ్లు విరుచుకుంటూ అన్నాడు.

"మా అమ్మకుకూడానా?" అని పంతులు మీదికి అల్లుడు విరుచుకపడ్డాడు.

"ఊరుకోరా రాముడూ, మన కర్మం కొద్దీ వాడికా బుద్ధిపుట్టింది. ఊరుకో తండ్రీ అని కొడుకును శాంతమ్మ వారించబోయింది. రాముడు ఏదో ఆలోచించినట్లు కనపడి వెనుకకు తగ్గాడు. అయినా బోలిగా ఊరుకోదలచనట్లు కుడిచేతితో మామ మెడపట్టుకొని ముందుకు తోశాడు. ఆ త్రోపుతో పంతులు బోర్లాపడ్డాడు. కొద్దిగా దెబ్బతగిలి ఉండవచ్చు. అందుకే పేగులు తెగిపోయేటట్లు పెద్దగా అరిచాడు:

"దుర్మార్గుడా, చంపుతావట్రా? తండ్రి చచ్చిన వేళెడు వెధవని తెచ్చి పెంచి ఇంతవాణ్ణి చేసింది యీ అనుభవం కోసమే అని తెలిసుంటే ఎప్పుడో నాశనం చేసి వుండేవాణ్ణి."

"నువ్విప్పుడు నన్ను నాశనం చెయ్యకుండా వదిలిపెట్టిందేమిటో చెప్పు?" ఠెక్కు అడుగుతున్నట్లు అడిగాడు మామకళ్ళల్లోకి నిర్లక్ష్యంగానూ, తీక్షణంగానూ చూస్తూ.

శాంతమ్మ ఒకసారి కొడుకువైపు తిరిగి "ఊరుకోరా తండ్రీ" అనీ, ఒకసారి అన్నవైపు తిరిగి "వాడితో ఏమిటే అన్నయ్యా, తెలిసీ తెలియనివాడు" అని బ్రతిమలాడుకొంటోంది. ఎవరూ వినిపించుకోలేదు. చివరకు పంతులు చెల్లెలువైపు తిరిగి "నీవూ తెలిసీ తెలియనిదానివే" అని, రాముడివైపు చూసి "నాతో విరోధం పెట్టుకొన్నవాళ్లు ఎవరూ బాగుపడలేదు. ముందు నీ గతికూడా అంతే చూసుకో," అని శాపంపెట్టి ఉద్రేకంతో ఊగిపోయాడు.

రాముడు ఎడమచేతిని విసనకర్రలా విసురుతూ "ఈ పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగవులే. ఐనా యీ ప్రపంచంలో ఎంతమంది ఎంతమందిని నాశనం చెయ్యటంలేదు. నాశనమయ్యేవాళ్లలో నేనొకణ్ణి. నాశనం చేసిన వాళ్లల్లో నువ్వొకడివి. ఫో, పోవయ్యా, నీ తాటాకు చప్పుళ్లకి భయపడే యింతకాలమూ పడివున్నాము. నీ గౌరవాన్ని నువ్వే చేజేతులా పోగొట్టుకొన్నావు." గడ్డిపోచకంటే హీనంగా తీసిపారేసినట్లు మాటలతో దులిపి వేశాడు.

పంతులుకు యిదంతా కాలబలం అనిపించింది. 'ఒరేయ్' అంటే గజగజలాడే వెధవ ఎంతమాటపడితే అంతమాట గడ్డిపోచకు కొరగాకుండా ఝాడించి పారేస్తున్నాడు. వొళ్లుమండింది. కానీ, వాడు వయస్సులో ఉన్నాడు. పైగా మూర్ఖుడు. పిచ్చికూడా రేగింది. అల్లరైతే నలుగురూ చేరుతారు. తాను వాళ్ళకు ఎంత అన్యాయం చేసిందీ లోకానికి తెలియదు. కొంత తెలుసును. తెలిసినా కల్పించుకోడానికి ఎవరికేం అవసరం? "నువ్వు యింత అన్యాయం చెయ్యవచ్చునా వాళ్ళను?" అని అడిగే ధైర్యం ముఖ్యంగా తనముందు ఎవరికీలేదు. ఐనా పదిమందిముందూ యీ అన్యాయాన్ని పడకుండా జాగ్రత్తపడటం అవసరమనుకున్నాడు లౌకికుడైన పంతులు.

ఈ అల్లరికి ఎదురింటిశాస్త్రి అప్పుడే వచ్చాడు. "ఏమిటి పంతులుగారూ?" అంటూ, వ్యాజ్యం విషయంలో సలహా పొందుతున్న పెద్దకాపు రామిరెడ్డి కూడా వస్తున్నాడు.

పంతులు కంఠస్వరం మార్చి చాలా ఓర్పుగా, నెమ్మదిగా మాట్లాడుతూ చెల్లెలి ముఖంలోకి నిదానంగా చూస్తూ సాభినయంగా అన్నాడు:

"ఇదిగో, శాంతా! నాకు అల్లరీ, ఆగం పనికిరాదు. నేను నీ సొమ్ము తిన్నా, నీవు నా సొమ్ము తిన్నా పరాయివాళ్లం కాదు గదా?" అని రెడ్డివేపు తెలివిగా ఒక నవ్వు విసిరి "ఏంరెడ్డీ, ఏమంటావు?" అన్నాడు.

"ఔను బాబూ, ఆమె చెల్లెలూ, నువ్వు అన్నవూ. ఒక్క పేగులోంచి వచ్చారు."


RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు.

1 సీసా రూ. 11-4-0.

ఎడ్వాన్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

మలకపేట బిల్డింగ్స్, హైద్రాబాదు-2.




## ★ మనుషులూ: పెద్దమనుషులూ ★

తలగుడ్డ దించి క్రింద కూర్చొని కాలికొలుకు తలగుడ్డను తగిల్చి పొడుగాటి పొగాకు కాడను జేబులోంచితీస్తూ అన్నాడు.

పంతులు అందుకొని "అ జ్ఞానం వాడికి లేకపోయింది ఇంతవరకు పెంచి పెద్దవాణ్ణి చేశాను వాడికి చదువు సరిగా అబ్బలేదంటే సరస్వతి అందరికీ అంటుతుందా? పూర్వజన్మ సుకృతం ఉండాలి మొదటినుంచీ అనుకుంటూవున్నాం కదా నీకూతుర్ని నాకొడుక్కు ఎందుకివ్వలేదంటే—భగవంతుడు వాళ్లిద్దరికీ కూర్చలేదూ ఇంతకంటే చెప్పవలసిందేముంది?"

"అవునవును" అని శాస్త్రి బలపరిచాడు

వీళ్లందరికీ పంతులు చెల్లెల్ని అన్యాయం చేసినట్లు తెలుసు ఎన్నోసార్లు కాంతమ్మతోనూ, రాముడితోనూ రహస్యంగా శాస్త్రి అనివున్నాడు

"పాపం మీరు నమ్ముకున్నందుకు అన్యాయం చేస్తున్నాడు మీరు యిలాగు కళ్లు మూసుకొనివుంటే ఎలాగు? ఇప్పటికే అంతా అయిపోయింది తరువాత విచారపడి ఏంలాభం" అని కానీ ఇవాళ పంతులు ముందు తల ఆడిస్తూ చెవుతున్నాడు ఆమెకు అయోమయం అనిపించింది

పంతులు మళ్లీ ప్రారంభించాడు

"ఇక యిప్పుడా నీకొడుకు పెద్దవాడై వాడు వొంట్లో శక్తివుంది సంపాదించ గలడు రెక్కలువచ్చాయి మీ అవసరాలన్నీ తీరాయి

ఇక పెళ్ళిసంగతి-నేను కాకపోతే ఇంకొకడిస్తాడు పిల్లను లోకం గొడ్డుపోలేదు

మేమూ పెద్దవాళ్ళమయిపోయాము చేతికింద మనవాడొకడు వుంటాడుకదా అనుకున్నాను మనస్సులు కలవనప్పుడు వాడు అల్లుడైనా కొడుకైనా తనవాడుకాడు నీకేమో కొడుకును కాదనలేవు ఇక ఒక్క క్షణమైనా వాడు నాయింట్లో వుండటానికి తగడు కనుక మీరు మీకు తోచినచోటికి వెళ్లి పోయిగా సంపాదించుకుని సుఖంగా ఉండండి"

— ఇంతలోకి పూజారి ఆచార్యులు కూడా అక్కడికి చేరాడు.

రాముడు ఉద్రేకంతో అన్నాడు: "అయితే ఇంట్లోనుంచికూడా వెళ్ళమంటున్నావా?"

"అవశ్యం! బాబూ, అవశ్యం వెళ్ళండి బాగుపడండి" అని శాస్త్రి, రెడ్డివైపు చూశాడు-దయచేయమన్నట్లు చేతులు జాపుతూ

ఆచార్యులు పెద్దమనిషి తరహాగా అన్నాడు

"ఎక్కడికి వెళ్ళగలరులెండి పంతులూ" అని కాంతమ్మవైపు చూసి "లోపలికి పొండమ్మా ఏవో కుటుంబకలహాలు వస్తుంటాయి" అన్నాడు

"వీలులేదు ఆచార్లూ శుభమని పిల్లపెళ్లి తలపెట్టాం రోజూ ఇంట్లో ఏడుపులూ, పెడబొబ్బలూ నాకు గిట్టవు వాళ్లసంగతి వాళ్లు చూసుకోకతప్పదు"


చల్లనైన, తెల్లని

# బ్రిల్‌క్రీమ్ BRYLCREEM

బ్రిల్‌క్రీమ్ వాడి మీ కేశములను ఎక్కువ నిగనిగలాడుచు నలుపుగా ఉంచుకొనండి

★ బ్రిల్‌క్రీమ్‌లోనున్న పరిశుభ్రమైన పేరుకున్న నూనెలు మీ కేశముల సహజ వర్ణదనము తళతళ మెరుస్తు కనపడేలాగ చేయును

★ శుభ్రమైన తెల్లని బ్రిల్‌క్రీమును ప్రతిరోజు మీ శిరస్సునకు వాడండి ఇది చుండ్రు రాకుండా మీ కేశములను శుభ్రముగ మరియు ఆరోగ్యకరముగా నుంచును.

★ బ్రిల్‌క్రీమ్ కొద్దిగా రాచుకుంటేనే చాలును! అందువలన పొదుపు చేకూరును నేడే ఒక సీసాను కొని మీకు మీరే నిర్ధారణ పరచుకొండి




ఇతర ఉన్నతి పొందిన వారివలె వినూ మన్కడ్ కూడ బ్రిల్‌క్రీమ్ వాడును




ఇహ ఉన్నతి పొందిన వారు వాడేది

బ్రిల్‌క్రీమ్

BRL 2968 (Tel.)



యుగయుగాల మగువల సౌందర్యపిపాస (తెలంగాణా దేవాలయ శిల్పం)

—ఫొటో: జి. ఆర్. వర్మ, తాడేపల్లిగూడెం

"ఇదిగో రామయ్యా, మామయ్యా నీ మంచి కోరకపోతే నిన్నింతవాణ్ణి ఎందుకు చేసాను? అనొక్కటి ఆలోచించుకో నిన్ను పెంచి పెద్దవాణ్ణిచేశాను నీకిప్పుడు రెక్కలు వచ్చినయ్ ఓం జయ్ పరమేశ్వరా! (వాలిక ముంగుపుచాపి, పళ్ళు గిలిమా చిటికవేశాడు) నేనే పంతుల్ని కాక పోతిని పెపెరెక్కలిరిచికట్టి (కోర మూపు మూస్తూ కొంటెగా) నాసామిరంగా, ఎందుకులే, మజా మాపించేవాణ్ణి" రెడ్డి అన్నాడు

"ఏడిశావ్ లేవోయ్, ఇదన తీర్చావు నువ్వానూ నిర్లక్ష్యంగా వెక్కిరిస్తూ అన్నాడు రాముడు

"రామిరెడ్డీ మన కెందుకూ? యిప్పుడు మనం మంచి చెప్పినా చెడ్డ చెప్పినట్లే అవుతుంది నువ్వూరుకో" అన్నాడు పంతులు

"ఊరుకోక నాకెందుకులే బాబూ, వింటే బాగుపడతాడని గానీ లేకపోతే ఎవడెట్లా నాశమై పోతే నాకేం" కసిగా పళ్ళుకొరుకుతూ అన్నాడు

"ఏం బాగు, నీ మొహంబాగు" కవ్వించినట్లు అన్నాడు రాముడు

రెడ్డి ఉలకలేదు, పలకలేదు

కాంతమ్మకు ఏమీపు తప్ప ఏ ఆలోచనా లేదు

రాముడు తల్లిని చెయ్యి పట్టుకొని "అకాస్తమాటా పొమ్మని - అనిపించుకున్నావుగా, రా, యింకెందుకూ" అని లాగాడు

కాంతమ్మ అయోమయంలో పడిపోయి దిక్కు తోచనటు ఎక్కడికి పోదాముంటావురా? ఎవరున్నారని రామనకు దిక్కు?" అన్నది

"ఎక్కడికో పోదాం రా, నా కోసమేగా నువ్వు బతికివుంది? నేను ఎక్కడికి తీసుకపోతే అక్కడికి రా నువ్వు ఎంత ఏడ్చినా యిక్కడ ఎవ్వరికీ జాలిలేనుకే వడూ ఎప్పటికైనా ఎవరి కాళ్ళమీద వాళ్ళు నిలబడాలి ఇంకో సయం - భగవంతుడు యిప్పటికైనా కళ్ళు తెరిపాడు"

ఇదే మొదలు అతని జీవితంలో తెలివిగా ప్రవర్తించటానికి రాముడు యీ విధంగా ప్రవర్తించ గలగటం మామకూ, మాచిన వాళ్ళకూ ఆశ్చర్యాన్ని కలిగించింది రాముడు సంకోచం, భయంవదిలేశాడు కడుపులో మంటకోదీ నోటకి ఎట్లా వస్తే అట్లా అంతా అనేసున్నాడు ఇదివరకు మామ కళ్ళల్లోకి మూడానికే భయం వేసేది ఇవాళ అభయం ఏమైపోయిందో! తాను మామ కళ్ళల్లోకి మాశాడు మామే ఏదో తప్పు చేసిన దొంగలా భయపడుతున్నట్లు కనపడ్డాడు

అమ్మను బతికించుకో లేక పోతానా అన్న మొండి ధైర్యం కలిగింది అతనికి.

దానితోపాటు నూరు ఏనుగుల బలం మనస్సుకూ, దేహానికీ వచ్చినట్లయింది యీ యింట్లో తమకు ఏనాటికీ స్థానం లేదు ఏనాటికైనా మెడబట్టి గెంటించుకోడానికి బదులు ముందుగానే వెళ్ళడం మంచిదనిపించింది అతని మనస్సుకు.

కాంతమ్మ తన కొడుకు రెక్కపట్టుకొని లాక్కుపోతుంటే కాదనలేకపోయింది.

పెద్ద నిట్టూర్పు విడిచి "సరే వెళ్ళమన్నట్టేనా అన్నయ్యా?" అని ఏడుస్తూ ఆజ్ఞకోసం ఎదురుచూసింది

"వెళ్ళు, వెళ్ళు, నీకేం! కొడుకు సంపాదించి పెట్టే వాడుండగా" చెప్పి పొడిచి వెక్కిరింపుగా చూశాడు

"సంపాదించి పెట్టనీ, పెట్టకపోనీ— నీకు కావలసిందల్లా మమ్మల్ని వేధించుకోవడమేగా" అని రాముడు ఒరలో నుంచి కత్తి దూసినట్లుగా అన్నాడు

"ఒంట్లో కండవుందని మిడిసిపాటు పడకోకురా అల్లుడా" బుగ్గి అయిపొమ్మన్నట్లు చూశాడు

"తలలు మార్చే తెలివి వుంది గదా నాకేం అనుకోవద్దు ఏనాటికయినా రోజులు మారక పోవులే మామయ్యా" అని దీర్ఘం తీస్తూ కసి తీర్చుకున్నాడు బదులుకు బదులుగా

"రెండో చీరా నీళ్లు తాగే చెంబైనా తెచ్చుకోనీరా" అంది తల్లి కొడుకుతో.

"ఇక అతనియింట్లో అడుగుపెట్టడానికి లేదు తాత తండ్రులిచ్చిన ఆస్తిపాస్తులే పోగా, పాత చీరా, సొట్ట చెంబూ రక్షిస్తాయా! వుంచుకోనీయి, అన్నిటితో పాటు" అని గదిమాడు.

పంతులు గంభీర మౌనం వహించాడు. ఆచార్యులు, శాస్త్రి తటస్థులుగా మొహాలు వేలాడ వేశారు. అకారణశత్రువైన రెడ్డి "అంతే కావాలి" అన్న మొహం పెట్టి చుట్టకు నిప్పు ముట్టించాడు.

తల్లీ, కొడుకూ ఏమీ ఆలోచనలు లేకుండా దుఃఖమూ, మొండి ధైర్యమూ నిండిన మనస్సులతో పంతులు యింటి సింహద్వారం వైపు వీపు తిప్పి ముందుకు సాగిపోతున్నారు

"తిన్నన్ని రోజులు తిని కండలు పెంచుకొని సంపాదించుకొనే శక్తి వచ్చేటప్పటికి మమ్మల్ని కాదని వెళ్తున్నారు ఈదిక్కుమాలిన వాళ్ళకు చేసిచేసి నా రెక్కలు ముక్కలైనై" వికారంగా పళ్లు కొరుకుతూ మెటికలు విరుస్తూ, వినపడకలేవని పంతులు భార్య అన్నమాటలు గాలిలో తేలి వెళ్ళి కాంతమ్మకు వినిపించినయ్

"నీవు మాకు చేశావా? మేము నీకు చేశామంటే పాపిష్టి దానా? నా జీవితమంతా మీకూ, మీకోసం వచ్చినవాళ్లకూ వండి వార్చడం లోనే ధారపోశానుగదే నా కొడుకు యింతప్పటినుంచీ మీగొడ్లు గోదకూ, మీరు చెప్పిన అడ్డమైన చాకిరిచేసి మీరు పెట్టిన తిండి మీకే ధారపోశాడు కదే. ఆమాట అంటానికి నీకు నోరు ఎట్లా వచ్చిందే" అని వెళ్తూనే వెనక్కు తిరక్కుండానే అన్నది

ఆ మాటలు కూడా గాలిలో తేలివచ్చి పంతులుకూ, పంతులు భార్యకూ వినిపించాయి

ఆ తల్లీ, కొడుకూ పక్షులలే విశాలప్రపంచంలోకి వెళ్లడం ఎవరికైనా జాలినీ, విచారాన్నీ కలిగించక పోవు—ఎవరికో ప్రత్యేక క్రూర స్వభావం కలవాళ్లకి తప్ప

పంతులు ఎడమ అరచేతిలో వేసుకొన్న పొడుమును కుడిచేతి రెండు వేళ్లతో పట్టు పడుతూ "ఎక్కడికి వెళ్తారో చూదాం" అన్నాడు తృప్తి పొందిన మనస్సుతోనూ, కుతూహలంతోనూ.

"ఆళ్లే మొఖం ఎక్కడికెళ్తారు బాబూ! మళ్ళీ ఎల్లుండి యీ వేళకు యేడుస్కుంటూ వచ్చి నీ పాదాలమీద పడకపోతే నా మీసం తీయించుకుంటా"నని ప్రతిజ్ఞ చేశాడు రెడ్డి మీసాన్ని మెలిపడుతూ

ఆచార్యులు అన్నాడు "రాముడు చాలా మూర్ఖుడే సుమా—మెత్తగా వుంటే చేసేమో అనుకున్నాను"

శాస్త్రి అన్నాడు "కాంతమ్మకూడా మారిపోయిందే!"

"అంతా మారిపోతారు బాబూ, వొంటికి కండ పడితేసరి అందరూ మారేవాళ్లే మనం తప్ప గడ్డి మొలుస్తూనే ఉంటుంది మేసే గుర్రాలే పోతాయి" పంతులు వేదాంతి చెప్పినట్లు చెప్పాడు.

"మా బాగా చెప్పారు బాబూ మీరు ఏది చెప్పినా వేదంలో ముక్కలే నండి బాబూ ఇంతకాడ మీ కోడలూ, నేనూ మీ బోధలే అనుకుంటుంటాము బాబూ"

"ఇది పిదపకాలం రామిరెడ్డీ పెద్దా చిన్నా, గొద్దీ గొప్పా, హెచ్చూ తగ్గూ, మిట్టాపల్లం అన్నీ నశిస్తున్నాయి ఇంకా ఏదైనా కొద్దీ గొప్పా వున్నదంటే మనవంటి వాళ్ళతో అదీపోయి ఏకచదరం అవుతుంది"

"అవునుబాబూ, అప్పటికిగాని పాపం పండదు"

* * *

నాలుగేండ్లయింది రాముడుగానీ, కాంతమ్మగానీ ఆ గ్రామానికి తిరిగిరాలేదు

వాళ్లు విజయవాడలో వున్నట్టు తెలిసింది దక్షిణామూర్తిగారనే వకీలింట్లో కాంతమ్మ వంటకు కుదిరింది ఆయన దగ్గరే రాముడు వకీలుగుమాస్తాగా చేరాడు

ప్లీడరుగారు పట్టుబట్టి రాముడిచేత పోయిన సంవత్సరం మెట్రిక్ పరీక్షకు చదివించారని గ్రామంలో తెలిసింది

* * *

రాముడు మెట్రిక్ ఫస్టుక్లాసులో ప్యాసయ్యాడనీ, ప్లీడరుగారు రాముణ్ణి కాలేజీలో చేర్పించారనీ తాజావార్త

ప్లీడరుగారికి తన చెల్లెలి కూతుర్ని కొద్దిపాటి ఆస్తితోపాటుయిచ్చి రాముడికి పెళ్ళి కూడా చెయ్యాలని వుద్దేశ్యంవుందట లోపల

* * *

కానీ, పెద్దకాపు రామిరెడ్డి బుర్రమీసం మాత్రం ఎప్పటిలాగే గంభీరంగానే ఉంది పంతులు పెద్దమనిషిగానే ఉన్నాడు. ★




గుండె దగ్గు శమనమునకు పెప్సును సేవించుడు

దగ్గులు, జలుబులు, గొంతు నొప్పులు, రొమ్ము పడిసెములు, ఇన్ఫ్లుయంజ ప్రమాదకరములు. పెప్సులో ఘనీభవ కఫమును తొలగించి వేయుడు పెప్సులోని శమనకర ఔషధ సారములు, త్వరగా దగ్గులను ఆపును, మంటతో గూడిన వాపును రహితమొనర్చును, ప్రమాదకర క్రిములను చంపును ఊపిరి తిత్తులను గొంతును శమనపరచును. డాక్టర్లు పెప్సును శిఫారసు చేసియున్నారు చిన్నలు పెద్దలు కూడ సేవింప వచ్చును, ఇందు హానికర ఔషధులు లేవు.



PEPS
పెప్స్
గొంతు మరియు గుండెం అంటువిరోధక బిళ్లలు
FPY-42-TEL

సోలు ఏజంట్లు దాదా & కంపెని, 86, నైనప్పనాయక్ వీధి మద్రాసు-1.